బ్రహ్మము వారి శత వార్షికోత్సవం



తిరువయ్యూరులో త్యాగరాజు వారు నివసించిన గృహము.

శ్రీ త్యాగరాజస్వామి సాక్షాత్తు వాల్మీకి మహర్షి అవతారము. అతడు సాధారణమైన శ్రీరామభక్తి అందుకు ప్రత్యక్ష నిదర్శనము. ఈ తేడా కాదు. స్వామివారు తమ కీర్తనలలో కొన్నిటిలోనూ, నిస్పష్టముగా ప్రకటించుకోకపోయినను, సూచనగా ఈసంగతిని సూచింపకపోయినవారు కూడ. ఆయన ఆశయపూర్తిచేశానని ఊరితిని అనారత ఏకాగ్రతతో అంకితి రామభక్తి చూపజాలకనే యుందురు.

కొందరు నారదావతారమనికూడ చెప్పుదురు.

వారు సంగీతసాహిత్యజ్ఞాన విషయములోను సరే, నిత్యనైమిత్తికాది కర్మానుష్ఠానములందును సరే, జ్ఞానభక్తి వైరాగ్యాదులందునుసరే, కీర్తనలు మొదలైనవానిని లోకోత్తరముగా రచించుటయందునుసరే- ఒక్కొక్కదానిలోను అసమానులు.

ఆయన మహాపుణ్యపురుషుడు. అంతే కాదు. పరమత్యాగి.

అంకితి త్యాగము—సాత్వికత్యాగము అనగా ఏమి చెసినాడు?

కామ్యమైన కర్మములను వదలిపెట్టుట సన్యాసమనియు, నిత్యనైమిత్తికకర్మలను చేసి, వాటిఫలములను వదలుకొనుట త్యాగమనియు భగవద్గీత. వేదవిహితమైన ఏనిత్యనైమిత్తికాది కర్మములుగాని దానిలో విశేషాసక్తిగాని, దానివల్ల రానున్న ఫలముమీద అపేక్షగాని లేకుండ 'ఈ పని మనము చేసి తీరవలసినది; ఇది ఈశ్వరాజ్ఞ' అన్న నిరీహాభావముతో చేయు కార్యమునకు సాత్వికత్యాగమని పేరనకూడ అందులోనే ఉన్నది. అగ్రజుడుచేసిన త్యాగము అటువంటిదే సరిగా అట్టి త్యాగమునే మన త్యాగయ్యగారు కూడ చేసినారా. తమకు భగవంతుడిచ్చిన సంగీతసాహిత్యజ్ఞానము, కీర్తనలపట్ల తమకు ఇతరులందు వైరాగ్యము, శ్రీరామచంద్రమూర్తి యెడల అనన్యసామాన్యమైన భక్తి - ఇంతటికీ యీయన్నందుకు తగినరీతిని తనవలెనే పలువురు శ్రీరామభక్తులను చేయవలెనన్న సమయములో వంటి ఉద్దేశ్యము లేకుండపోవునా అని ఎవరైనా అనగలరా ఈయన సమయములో? కంతచేరిన శిష్యులకు పనస్తూర్తిగా తను నేర్చిన విద్యను ఎక్కడ తనను మించిపోతాడో అన్న ఈర్ష్యతో సరిగా జెప్పక రోజులతో పోవుచుని సంవత్సరముల తరబడి యీ దుష్టచు, శిష్యులచేత ఇంటిపనులు, సొంతపనులు అదే పనిగా చేయించుకొనుచు కాలక్షేపము చేయు పాపాన ఈయన ఎన్నడైన పోయినాడా? తాను తన కీర్తనలు చేసినందుకు పరమ ప్రయోజనము — వీటిని ఇతరులు గూడ గ్రహించి, తమ తమ శారీరములకు అనుగుణముగా, హాయిగా పాడుకొని వారును భగవన్నామోల్లాసన పాత్రులగుదురు గాక అన్నదే పరమ ప్రయోజనముగా పెట్టుకొన్న నిస్స్వార్థశిరోమణి ఆయన. అందుకల్లనే, సంగీతములో ప్రవేశమున్నవారు, లేనివారూ ఎవరు వచ్చినను సరే, ఎందరు వచ్చినను సరే, అందరిని, నిరాక్షేపముగా శిష్యులను చేసుకొని, అందరికిని అరమరికలు లేకుండ తన కృతులను నేర్పించి, వారిచేత తిరిగి పాడించి వింటూ వుండేవారు ఆయన. అందుచేతనే ఆయన కీర్తనలు ఆయనకాలములోనే దేశంతటా — ద్రవిడ పాండ్యదేశములలోనే కాక ఆంధ్రకర్ణాటక కేరళదేశములలో కూడ విశేషముగా వ్యాపించగలిగినవి. అప్పటికి గూడ అది తన పనిగా ఆయన ఎంచినవాడు కాదు. ఆ విశేష వ్యాప్తికూడ రామచంద్రమూర్తి కరుణాకటాక్షమే అనుకొనినట్లు ఆయన.

మరియొక విశేషము. "పద్యః ఫలంగు సంగీతం" అన్నట్లు నాలుగు వర్ణములు, పదికీర్తనలు పాఠము నేర్చుకొన్నాడో, లేదో వెంటనే పెద్ద సంగీత విద్వాంసుడై మొట్టమొదట కొంచెము సిగ్గుతో ప్రారంభించినా క్రమముగా వందలూ వేల పారితోషికాల పాటకుడై, ఒక చేత అంతటి ఆర్భాటము కలగక పోయినా ఎక్కడైనా నాలుగు ట్యూషనుల సంపాదించుకొనో, అదీ కాకపోతే ఏ రేడియోలోనో నాలుగు పాటలుపాడి, అదీ సాధ్యం కాకపోతే కట్టకడపట "ధన్యాః కృష్ణాభగవతా భువతి" అన్నట్లు నామకిరి జాలర్లు చేత బట్టి హరికథలు చెప్పే భాగవతులుగా తయారవుతారు — ఇత్యాది దీక్షితులు మనత్యాగయ్య అన్నదైనా ద్రవ్యాభిలాషతో ఇటువంటి పనులు చేసినాడా? రామరామ! అన్నదును చేయలేదు. నిధులను గడ్డిపోచకంటే హీనముగా చూచిన నిష్కాముడు ఆ మహానుభావుడు.

ఇట్లు సంగతజ్ఞుడై, ఎటువంటి ఫలాపేక్షకూడ లేకుండ, ఇది మనపాలబడిన కర్తవ్యము, ప్రయోజనముతో, ఫలముతో మనకు నిమిత్తములేదు అన్న మహోదార హృదయముతో లోకోత్తరమైన కీర్తనలు రచించి ఆయనకాలములోను, ఈకాలములోను, రాగల కాలములోనూ కూడ మహత్తరమైన ప్రజోపకారము చేసిన ఆ మహానుభావునిని గీతావతారప్రకారము సాత్వికత్యాగి అనుటకు ఆక్షేపమేమి?

ఆ మహాత్ముని విమర్శనములో సంగీతవిద్వాంసులను, సంగీతరసికులను, తత్కృతుల భక్తగోష్ఠులను తమతమ కృతజ్ఞతలను విన్నవించుకొనుట తప్పక సరియైన విధాయకము.

(మ్యూజిక్ అకాడమీ వారి శతవార్షికోత్సవములో చదువబడిన ప్రసంగమునుండి.)

త్యాగబ్రహ్మ శతవార్షికోత్సవములు ఈ వారం అంతా ఆంధ్రదేశమునం దనేక ప్రాంతముల అత్యంత ఉత్సాహంతో, వైభవంగా జరుపుతూ ఉన్నారు. ప్రాచీనాంధ్ర కళాసంస్కృతుల పునరుజ్జీవన కార్యక్రమమున కిది ఉపక్రమణికయై ఆంధ్రజాతి సర్వతోముఖాభివృద్ధికి దోహదంచేయునని ఆశించుచున్నాము. ఈ శుభసమయమున త్యాగరాజు జీవిత గాథను, ఇతరములను ఆంధ్రమహాజనుల కర్పించుచున్నాము.

శ్రీ స్వామివారి సాత్వికత్యాగము

[శ్రీమతి సరస్వతీబాయి]

మిక్కిలి శ్రద్ధగలవాడై అన్నన్ని కీర్తనలను నాయించినారుగదా, ఇదేమి సామాన్యమైన ఉపకారమా? పదునారకు పదకొండాలంపాటు ఉపయోగించునట్లు నిర్వాజముగా చేయు మహాకార్యము కాదూ ఇది?

పోనీ, ఇతడు ఉపకారము చేసినాడుగదా, తీర్చుకులన్నీ నేనేగదా. చేసినవనను అన్న అహంకారబుద్ధిగాని, ఇన్నీ నాపేకదా అన్న మమకారబుద్ధిగాని మన త్యాగయ్యగారు ఎక్కడనైన, ఏరూపానైన చూపుకొన్నారా? లేనేలేదు. ఆయన అత్యంతాలా నిర్మముడు, నిరహంకారుడు.

మరీన్నీ — ఇంతటి నిస్సంగుడై కీర్తనలల్లినాడు సరే 'ప్రయోజనమనుద్దిశ్యనమందోపి ప్రవర్తతే' అన్నట్లు ఈ జనులకు అటువంటి ఉద్దేశ్యము లేకుండపోవునా అని ఎవరైనా అనగలరా ఈయన సమయములో? కంతచేరిన శిష్యులకు పనస్తూర్తిగా తను నేర్చిన విద్యను ఎక్కడ తనను మించిపోతాడో అన్న ఈర్ష్యతో సరిగా జెప్పక రోజులతో పోవుచుని సంవత్సరముల తరబడి యీ దుష్టచు, శిష్యులచేత ఇంటిపనులు, సొంతపనులు అదే పనిగా చేయించుకొనుచు కాలక్షేపము చేయు పాపాన ఈయన ఎన్నడైన పోయినాడా? తాను తన కీర్తనలు చేసినందుకు పరమ ప్రయోజనము — వీటిని ఇతరులు గూడ గ్రహించి, తమ తమ శారీరములకు అనుగుణముగా, హాయిగా పాడుకొని వారును భగవన్నామోల్లాసన పాత్రులగుదురు గాక అన్నదే పరమ ప్రయోజనముగా పెట్టుకొన్న నిస్స్వార్థశిరోమణి ఆయన. అందుకల్లనే, సంగీతములో ప్రవేశమున్నవారు, లేనివారూ ఎవరు వచ్చినను సరే, ఎందరు వచ్చినను సరే, అందరిని, నిరాక్షేపముగా శిష్యులను చేసుకొని, అందరికిని అరమరికలు లేకుండ తన కృతులను నేర్పించి, వారిచేత తిరిగి పాడించి వింటూ వుండేవారు ఆయన. అందుచేతనే ఆయన కీర్తనలు ఆయనకాలములోనే దేశంతటా — ద్రవిడ పాండ్యదేశములలోనే కాక ఆంధ్రకర్ణాటక కేరళదేశములలో కూడ విశేషముగా వ్యాపించగలిగినవి. అప్పటికి గూడ అది తన పనిగా ఆయన ఎంచినవాడు కాదే

"తెలుగువారు త్యాగరాజును గౌరవించుట ఎట్లు?"

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి]

[రాజమహేంద్రవరం, కళాభివర్ధనీ పరిషత్తు యాజమాన్యాన ఈనెల 8న త్యాగరాజ శతవార్షికోత్సవము ప్రారంభమయింది. పండిత శ్రీశ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు 'తెలుగువారు త్యాగరాజును గౌరవించడం ఎట్లా' అనే విషయమై వుపన్యసించారు ఆ ఉపన్యాస సంగ్రహం ఇది.]

ఇవాళ మనం, గానం విని ఆనందించడానికిమాత్రమే యిక్కడ సమావేశం కాలేదు. కర్ణాటక గానానికి రూపురేఖలు దిద్ది, చిరస్థాయిగా చేసిన శాకర్ల త్యాగరాజు వరమపదించి యిప్పటికి సరిగా వంద సంవత్సరాలయింది. దేశంలో ఏటా, పుష్యమాసంలో త్యాగరాజు సంస్మరణాలు జరుగుతూనే వున్నాయి; కాని ఈ యేటి ఉత్సవాలకు చాలా విశిష్టతవుంది. మనం త్యాగరాజు సమకాలికులం కాలేకపోయినా, ఆతని యెడబాటి శతవార్షిక వర్ధంతి జరిపే అదృష్టం పెట్టిపుట్టాం యీ త్యాగరాజ శతవార్షిక వర్ధంతి మనకు జీవితాంతపర్యంతమైన అలంకారం.

ఆంధ్రులైనవాడు ప్రతీవాడూ ఈ వర్ధంత్యుత్సవం జరిపించవలసిందే. ఈ వర్ధంత్యుత్సవంలో పాలు పుచ్చుకోవలసిందే. ఈ వర్ధంత్యుత్సవంయాని ఆనందించవలసిందే ఈ వర్ధంత్యుత్సవంలో పునీతుడై తరించవలసిందే.

పత్రికలలో చూస్తున్నాను. వారూ వారూ చెప్పగా వింటూనూ వున్నాను. ఈ మహోత్సవాలు జరుగుతున్నచోట త్యాగరాజు విగ్రహానికి పూజా పురస్కారాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. పుళోహితుడితో పనిలేకుండా నేను స్వయంగా షోడశోపచారపూజ చెయ్యగలను; కాని నాకది యిష్టంలేదు. ఏమంటే? ఇప్పుడు మనం యిరవయ్యొకటోద్ది మధ్యకాలంలో వున్నాం. ప్రపంచం అంతా యేదేశానికి పోతుందో ఆదారికి యీపూజా పురస్కారాలు విరుద్ధం. మనం మనిషిని మనిషిగానే గుర్తించడం యీపాటికి నేర్చుకోవాలి. ఆ మనిషి జీవితంలోవున్న విశిష్టత తెలుసుకుని, ఆ విశిష్టతను మన జీవితాలలో ప్రవేశపెట్టుకోడానికి ప్రయత్నించడమే మనం చెయ్యతగ్గది. ఇదే ఆమనిషి పరిఅయినపూజ. ఈ విషయం తెలుసుకోకపోవడంవల్లనే మనం యేమీ చెయ్యలేక పోతున్నాం. కళాధర్మాన్ని బతికివున్నప్పుడల్లా కాల్చుకుతిని, ఆతడు చచ్చిపోయాక ఆతనిపేరుగా బొమ్మకట్టి, యిన్నిపీస్లు పెట్టి యిన్నిపువ్వులు వేసి, యింతి ప్రసాదం మాత్రం స్వయంగా కొక్కడం మనం యీపాటికి కట్టిపెట్టాలి.

ముఖ్యంగా త్యాగరాజు విషయమై మనం చెయ్యతగ్గది చాలావుంది. ఆతను గాయకుడే కాక ఏమేమి అవస్థలు పడ్డాడు, కర్ణాటకగాన బ్రహ్మ కావడం ఆతను చేసిన సాధన ఎంతటి? ఇప్పటికైనా మనం ఇలాంటి విషయాలు తెల్సుకోవాలి.

సంగీతంలో సాహిత్యానికి ప్రాధాన్యత లేదని కొందరంటున్నారు. అది తప్పు సిద్ధాంతం. రాగాలకు విద్వత్స్వరాలతో ఒకమార్గం యేర్పడింది. అస్వరసంపుటి ఉత్పత్తి అనాగం ఉత్సవం అవుతుంది. అది ప్రస్తారం అనగలం. పెట్టడానికి మాత్రాలున్నాయేగాని, దాన్ని నిలిపి వుంచడం యెవరికీ సాధ్యంకాదు. త్యాగరాజు పాట గొప్పగానే వుండేదో సామాన్యంగావుండేదో మనం చెప్పలేం. అతనిలా పాడాడు అని యెవరూ చెప్పలేరు. అతనపాడినట్టు ఎవరూ పాడలేరు. ఎవరుపాడినట్టూ యెవరూ పాడలేరు. ఏగాయకుడూ కూడా తాను ఒకమాటు పాడినట్టు మరోమాటు పాడలేడు. త్యాగరాజు సాహిత్యంలోనే గానం నిబంధించి మనకిచ్చాడు. ఆతని సాహిత్యం మనకి ప్రధానం కాకపోతే మనకి ఆతని జ్ఞానం లభించదు. ఆతని తత్వమనకి అర్థంకాదు. ఆతనిశక్తి మనకి బోధపడదు. ఆతని మహోత్సాహంతో ఆజన్మాంతం ఆయిన ఆతని మహోగాయకత్వం మనకి అందదు.

కనకనే మనం త్యాగరాజుని గౌరవించాలంటే ఆతని కృతులు నేర్చుకోవాలి. అథవా ఆతని కృతులు వినాలి. ముఖ్యంగా ఆకృతులు పాడేవారిని బ్రహ్మరథం పట్టి ఊరేగించాలి.

ఇతర వాగ్గేయకారులు

(4-వ పేజీ తరువాయి)

వంటి హరికీర్తనలను రచించి గురూపదేశ ఘనత నిత్యమును సంస్కరించి తద్వారా అపరోక్షముండవలెననినవారు.

కవులుగా, గాయకులుగా, సంఘసంస్కర్తలుగా, భక్తులుగా ఇరువురకు చాల సామీప్యమున్నది.

ముత్తుస్వామిదీక్షితార్, శ్యామశాస్త్రిలతో పోల్చిన త్యాగరాజస్వామి ప్రాముఖ్యమంగా తెల్లబారుతుంది. అంబికాభక్తుడు, అనుపమ ప్రజ్ఞావిధియైన వాగ్గేయకారకుడూ అయినాకూడా శ్యామశాస్త్రి తన సంస్కరణాభిలాషను త్యాగరాజుల వారివలె ప్రయోగింపజేయలేకపోయాడు ముత్తుస్వామి దీక్షితుడూ. అంటే, మంత్రయోగ, జ్యోతిష, అద్వైతశాస్త్రములలో ఆయనకున్న అపారపాండిత్యము ఆయన కీర్తనలలో జల్లివిరిసినది. సంస్కృత శాబ్దిమానముతో, ఉదాత్తమైన శైలిలో యతిప్రాసలతో అంత్యానుప్రాసల సొంపుతో ఆయన కీర్తనలు విరాజిల్లుతుంటవి. వేంకటముఖి సంప్రదాయమున నడిచిన ఆయనకూ త్యాగరాజుకూ చాలభేదమున్నది. హాయి, సొగసు, తేటతనము, శబ్దమాధుర్యము ఇమిడించుకొని ద్రాక్షాపాకమున నడచు త్యాగరాజు గానానికి, గంభీరతతో, స్పష్టతతో, పండితపాకంలో నడిచిన దీక్షితార్ కృతులకు, అపారమైన భేదమున్నది.

తన ఆదర్శాన్నమ్యంతో, తన జీవిత సార్థక్యాన్ని, తన గాన విశేషంచే పొందగలిగి త్యాగరాజస్వామి పురందరదాసు వలె పరోజన్మమెత్తడు.

చేనేత వస్త్రములు

గ్యారంటీ రకములలో 80, 60, 40, 30 నెంబర్లలో చీరెలు, ధోవతులు, క్రొత్త క్రొత్త డిజయినులలో షర్టింగులు, జాకెట్లు గౌనులకు ఉపయోగపడు అన్నిరకముల వస్త్రములు కంట్రోలు ధరలకు మా వద్ద దొరుకును. కావలసినవారికి ధరలజాబితా అన్నివివరములు వెంటనే తెలుపబడును.

వివరములకు ఈ క్రింది అడ్రెసుకు వ్రాయుడు: గుద్దంటి శేషయ్య,

చేనేతవస్త్రాల హోల్‌సేల్ మర్చంటు, పేరాల, చీరాలపోస్టు.



మీ బిడ్డ దగ్గు ప్రమాదమేమి కాదు

పిల్లలు పెద్దవారవుతారు. వారి శరీరపనితనాలు మెరుగవుతూ వుంటుంది. పెద్దవారికి వుండే సుగుణాలు వారికి అలవడుతూ వుంటాయి. ఇందుకనే పిల్లల పెట్టాసిన్ పిల్లల శరీరపనితనాలు అనుకూలంగానే చేయబడియున్నవి.....మన్నవు...అయినను తాత్కాలికగా జరిగేయుడు; దురికరం అయినను నయమవుతుంది. (పెద్ద పెట్టాసిన్ గోడు (Dose) రోగి వూరుకుంటే పోవును. త్యాగలేదా అదు పడ్రకరమును. మరియు దగ్గును మొదటి లోనే నాశనమగును.

మీ పెద్దబిడ్డగారి పిల్లకు కలుగుతే పిల్లల పెట్టాసిన్ కావాలని అడగండి. మక్కువిస్తుంది. గ్రాంథియ, పరిశోధన, ఇన్ఫ్లుయెంజా జలుబు రోగాలలో తాలా పనితనమైనది. 4 అవున్సు మరియు 16 అవున్సు సీసాలలో వుంటుంది.

సిండెటిక్ (ఇండియా) లిమిటెడ్

బొంబాయి 7. ఫోను- 42650.

లండన్ ఆఫీసు -128/129 కింగ్సువే లండన్ డబ్ల్యు. సి. 2.

స్టాకిస్టులు: ఎం. జి. వోరా & కో. 423 కాల్బాదేవీరోడు. బొంబాయి 2.

సోల్‌డిస్ట్రిబ్యూటర్సు: దక్కన్: దక్కన్ డిస్ట్రిబ్యూటర్సు, లక్డీకాపూల్, పూనా 2. సెంట్రల్ ఇండియా. సెంట్రల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్సు 44, రాంబాగ్ రోడ్. ఇందోరు. మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్‌డిస్ట్రిబ్యూటర్సు: మెసర్సు బీరియంబర్ మర్చంటైల్ యేజన్సీ, 99-ఎ. లక్ష్మీనరసింహ మద్రాసు.



ఈ వ్రాతప్రతి భాగవతములో మొదటిపుట.

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లి॥

విశాఖపట్టణము.

విశాఖపట్టణము రేవునుండి జనవరి 18, 28-వ తేదీలను రంగూనుకు పోవుటకు ఏర్పాటుకాబడిన "ఎక్మా" స్టీమరు కొన్ని తాత్కాలిక కారణములవలన ప్రయాణము ఆపుచేయడమయినది.

ది కోరమాండల్ కంపెని లిమిటెడ్.,

ఏజంట్సు.

Tel: address "ORANAMENTAL"

ORIGINAL STAR RANGOON DIAMONDS

TRADE MARK

ఒరిజినల్ స్టార్ రంగూన్ వజ్రములు

సాయిసింటు వజ్రములు మావద్ద దొరకును.

GOLDEN STAR DIAMOND COMPANY,

గోల్డన్ స్టార్ డైమండ్ కంపెనీ

పెద్దబజార్ - తిరుచ్చినాపల్లి.

AVAILABLE :

Saya Sint's Electro Diamonds